విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 05 మార్చి 2025 8 పేజీలు

ఫాం-7 అక్రమ దరఖాస్తులపై

విచారణకు సిట్

- ప్రకాశం ఎస్పీ నేతృత్వంలో సాగనున్న దర్యాప్తు
- గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే 'ఏలూరి' న్యాయపోరాటం
- సిట్ విచారణకు పట్టుబట్టి కార్యచరణ
- ఎట్టకేలకు సిట్ ఏర్పాటు
- రాష్ట్రస్థాయిలో సంచలనం రేకెత్తిస్తున్న 'సిట్'

విశాలాంధ్ర - బాపట్ల : అక్రమ మార్గంలో అధికార దాహంతో తెలుగుదేశంపార్టీ సానుభూతిపరులు, తటస్తుల ఓట్లు తొలగించేందుకు అప్పటి అధికార పక్షం వైసిపి చేసిన అక్రమ ఫాం-7 దరఖాస్తుల వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసింది. ప్రకాశం జిల్లా ఎస్పీఆర్ దామోదర్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ సీఎస్ కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బృందంలో గుంటూరు పశ్చిమ సబ్ డివిజన్ డిఎస్పి అరవింద్‌ను సభ్యుడుగాను మరో అధికారిని సభ్యుడుగా నియమించుకుని వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొంది. సిట్‌కు పోలీస్ స్టేషన్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందం సిఐడి డీజీపీ నియంత్రణలో పనిచేయనుంది. అలాగే సిట్ బృందానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించాలని బాపట్ల జిల్లా ఎస్పీని ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి సిట్ బృందం దర్యాప్తు పురోగతిని ఈసీకి దర్యాప్తులో భాగంగా సిట్ ఎవరినైనా విచారించి,అరెస్టు చేయవచ్చునని ఉత్తర్వుల్లో పేర్కొంది.

- ఎమ్మెల్యే ఏలూరి పోరాటం :

పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ మార్గంలో 24 వేలకుపైగా ఓట్లు తొలగించేందుకు వైసీపీ నేతలు,కార్యకర్తలు ఫాం-7 దరఖాస్తులు చేయించిన వ్యవహారం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఎమ్మెల్యే ఏలూరి పెద్ద ఎత్తున పోరాటం చేశారు. ఎన్నికల కమిషనర్ను కలిసి వినతి పత్రాలు అందజేశారు. అర్హులైన ఓటర్లను అన్యాయంగా తొలగిస్తున్నారని సాక్షాదారాలతో సహా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో ఎమ్మెల్యే ఏలూరి న్యాయపోరాటానికి మిగతా 2 లో ...

ఆలపాటికి ధ్రువీకరణ పత్రం అందజేత

విశాలాంధ్ర- బాపట్ల : కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలల్లో విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు గుంటూరు జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ధ్రువీకరణ పత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్ఎస్‌కే ఖాజావలి, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

పట్టభద్రులు 'ఆలపాటి' వైపే...

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం సాధించారు. సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం ఉదయం 6.30 గంటల వరకు కొనసాగింది. మొత్తం 700 మంది సిబ్బంది మూడు షిఫ్ట్‌లలో 28 టేబుళ్ళలో 9 రౌండ్‌లలో లెక్కింపును పూర్తి చేశారు. మొత్తం 2,41,774 ఓట్లు పోలవ్వగా చెల్లుబాటు అయిన ఓట్లు 2,14,865 కాగా చెల్లని ఓట్లు 26,909గా మిగతా 2 లో ...

ఎమ్మెల్యే బూచేపల్లిను కలిసిన మేడికొండ

విశాలాంధ్ర-ముండ్లమూరు : వైఎస్ఆర్‌పి రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీగా నియమితులైన మేడికొండ జయంతి మంగళవారం వైఎస్ఆర్‌పి జిల్లా అధ్యక్షుడు మరియు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మను కలిసి తనకు రాష్ట్ర స్థాయి పదవి ఇప్పించడంలో సహకరించిన దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకు ధన్యవాదములు తెలిపారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం తన వంతు చేయూత అందిస్తానని, అందుకు సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మానంద రెడ్డి, మేడికొండ శేషగిరిరావు, దాసరి మురళి, రామకోటేశ్వరరావు, కిలారి ఆదినారాయణ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచలేదు..పెంచదు

మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అద్దంకి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ ఛార్జీలను ఇప్పటి వరకు పెంచలేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పెంపు ఉండబోదని శాసన మండలి సాక్షిగా ప్రకటించారు. శాసన మండలిలో మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల సందర్భంగా గౌరవ సభ్యులు శివరామిరెడ్డి, అరుణ్ కుమార్,రవిబాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ రంగాన్ని సర్వ నాశనం చేసిన తీరును సభకు వివరించారు. తద్వారా వైసీపీ నేతలు చేస్తున్న సత్యదూరమైన ఆరోపణలను తిప్పి కొట్టారు. విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన వైసీపీ నాయకులకు కనీసం మాట్లాడే అర్హత కూడా లేదని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం చివరి రెండేళ్ల పాలనలో ప్రజలపై రూ.15,000 కోట్ల విద్యుత్ భారం మోపిందని వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సుమారు రూ.8,113 కోట్లకుపైగా విద్యుత్ ఛార్జీలను పెంచి ఈఆర్సీకి పంపిందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి కూడా మరో రూ.11,000 కోట్లు పెంపుపై ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి గుర్తుచేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రక్రియ మూడు నెలల్లో పూర్తి కావాల్సి ఉండగా, దానిని దాదాపు 20 నెలల కాలానికి సాగదీసిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ ప్రతిపాదనలతో పెరిగిన రూ.15,000 కోట్ల విద్యుత్ భారాన్ని కూటమి ప్రభుత్వంపై మోపేలా ప్రజలను మభ్య పెడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

- టీడీపీ ప్రభుత్వంలో మిగులు విద్యుత్ రాష్ట్రంగా :

రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి పరంగా అనేక అవాంతరాలు ఎదుర్కొందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. 2014లో అధికారం చేపట్టిన టీడీపీ విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టిందని మంత్రి పేర్కొన్నారు.

ఆలపాటికి ధ్రువీకరణ పత్రం అందజేత

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు ప్రకటించారు. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు 1,45,057 ఓట్లు రాగా పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుకు 62,737 ఓట్లు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 82,320 ఓట్ల మెజారిటీలో కేఎస్ లక్ష్మణరావుపై ఆలపాటి విజయం సాధించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ పర్యవేక్షించారు.

8న సీఎం సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 8వ తేదీన మార్కాపురం నియోజకవర్గంలో పర్యటించనున్నారని, సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం కోరుతూ మంగళవారం సాయంత్రం తన నివాసంలో ఏర్పాటు చేసిన టీడీపీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి హోదాలో మార్కాపురం వస్తున్న చంద్రబాబుకు నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని అందుకనుగుణంగా పార్టీ కార్యకర్తలందరూ కృషి చేయాలని కోరారు. ఎన్డీఏ పాలనలో రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని అన్నారు. ముఖ్యంగా వెనుకబడిన పశ్చిమ ప్రకాశం అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ ఎస్‌కె మౌలాలి, పార్టీ నాయకులు మాలపాటి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కందుల :

ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్కాపురం రానున్న నేపథ్యంలో హెలిప్యాడ్‌కు సంబంధించి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సబ్ కలెక్టర్ వెంకట త్రివినాద్‌లు మంగళవారం ఎస్వీకేపీ కళాశాల గ్రౌండ్ మరియు తర్లుపాడు రోడ్డులోని సాయిబాలాజీ స్కూల్ దగ్గరలో గల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట మండల తహశీల్దార్ చిరంజీవి ఉన్నారు.

ఫ్లెక్సీలు తొలగించిన మునిసిపల్ అధికారులు

విశాలాంధ్ర -ఒంగోలు : ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జన్మదిన వేడుకలు ఈనెల 5వ తేదీన ఒంగోలులో భారీ ఎత్తున నిర్వహించనున్నారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగానే కాకుండా ఒంగోలులో కూడా అభిమానులు, టిడిపి శ్రేణులు భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే ఈ ఫ్లెక్సీలను ఒంగోలు మున్సిపల్ అధికారులు తొలగించారు. దీంతో ఆగ్రహం చెందిన దామచర్ల సత్య అభిమానులు, టిడిపి శ్రేణులు మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఫ్లెక్సీలకే అధికారులు అనుమతులు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. అధికార పార్టీ నాయకుల ఫ్లెక్సీలకే దిక్కు లేకపోతే సామాన్యులు ఏ విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని ప్రశ్నించారు. అయితే మున్సిపల్ అధికారులు మాత్రం ఒంగోలు నగరంలో డివైడర్ల ఆధునికరణ, మొక్కలు నాటడం వంటి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో ఎటువంటి ఫ్లెక్సీలకు అనుమతి లేదని, ఎవరు ఏర్పాటు చేసిన తొలగిస్తామని పేర్కొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మహిళలు ఇంటి పనులకే పరిమితం కాకుండా అన్ని రంగాలలో బాగా రాణించాలని తహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మంగళవారం మహిళ అంతర్జాతీయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శన కార్యక్రమములో తాహ సిల్దార్ ముఖ్యఅతిథిగా పాల్గొని అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పి నాగలక్ష్మి అధ్యక్షత వహించారు. ప్రతి మహిళ రోజుకు ఒక గంట పాటు ఆర్థిక స్వాతంత్రం. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడి కేంద్రాల అభ్యున్నతకు టీచర్లు నడుం బిగించాలని కోరారు. అంగన్వాడీ టీచర్లు తయారుచేసిన పోషకాహారాలతో ప్రదర్శన నిర్వహించారు. వీటిని తహసిల్దార్ వేమూరి ఆది లక్ష్మి జెడ్పిటిసి డి. రమణమ్మ వెలుగు ఎపిఎం టి బాబురావు మండల పరిషత్ ఏవో విజయలక్ష్మి సీనియర్ అసిస్టెంట్ శకుంతల సి హెచ్ ఓ ఆర్ ప్రసాద్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు పి నాగలక్ష్మి పార్వతి బాయ్ తొలగించారు.

విచారణకు సిట్

(మొదటిపేజీ తరువాయి)

దిగారు. అధికార యంత్రాంగం మొత్తం అధికార పక్షానికి కొమ్ముకాస్తుందని, సాక్ష్యాలతో సహ నిరూపించి పలువురు అధికారులను సస్పెండ్ అయ్యేలా చేశారు.ఆది నుంచి స్పష్టమైన అవగాహనతో ఓటర్లను చైతన్యం చేస్తూ ఎక్కడికక్కడ అప్రమత్తం చేశారు.ఒక దశలో హైకోర్టును ఆశ్రయించి ప్రభుత్వంపై పోరాటం సాగించారు.

- సిట్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి :

వైకాపా అధికార దాహంతో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు,మోసపూరిత సమాచారంతో ఓట్లను తొలగించేలా కుట్రలు చేశారని ఎమ్మెల్యే ఏలూరి సమగ్ర సమాచారాన్ని ప్రభుత్వం ముందు ఉంచారు.అక్రమాలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదని భీష్మించారు.పర్చూరు నియోజకవర్గంలో ఓట్ల తొలగింపు కోసం గంపగుత్తగా ఫాం-7 దరఖాస్తులు చేశారని,24 వేల ఓట్లను ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తొలగించారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు హోంమంత్రి అనిత,డిజిపిలను స్వయంగా కలిసి విన్నవించారు.ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ఫిర్యాదుతో స్పందించిన ప్రభుత్వం పర్చూరులో 24 వేల ఫాం-7 దరఖాస్తులు పెట్టడంపై సిట్ బృందాన్ని ఏర్పాటు చేసింది.ఈ కేసు దర్యాప్తులో భాగంగా పూర్తి విచారణాధికారాలను సిట్‌కు అప్పగించింది.

- రాష్ట్రవ్యాప్తంగా సంచలనం :

పర్చూరు నియోజకవర్గంలో 24 వేల ఓట్ల ను తొలగించేందుకు అప్పటి అధికార పక్షం పెద్దలు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు.అయితే ఎమ్మెల్యే ఏలూరి వైసీపీ ప్రభుత్వ అక్రమాలను ఎండగడుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని పెద్ద ఎత్తున ఎమ్మెల్యే ఏలూరి పోరాటం సాగించారు.అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారని,అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఏలూరి ఫిర్యాదు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.అధికార పక్షం షాప్ కిందనీరులా అధికార దాహంతో ఓట్లను తొలగిస్తుందని పేర్కొనడంతో అన్ని నియోజకవర్గాల్లో నేతలు అప్రమత్తమయ్యారు.దీంతో వైసీపీ అక్రమాలకు అడ్డుకట్ట పడింది.ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే ఏలూరి పోరాటపటిమను కొనియాడారు.

- కుట్రలను ఛేదించి అఖండ మెజారిటీ :

వైసీపీ నేతల పన్నాగాన్ని పసిగట్టిన ఎమ్మెల్యే ఏలూరి ప్రజలందరినీ చైతన్యం చేస్తూ న్యాయపోరాటం దిశగా అడుగులు వేశారు. అక్రమ ఓట్ల తొలగింపు వ్యవహారంలో అధికార పార్టీకి తొత్తులుగా మారిన పలువురు అధికారులను సస్పెండ్ చేసే వరకు ఉద్యమించారు. ఎమ్మెల్యే ఏలూరిపై నమ్మకం విశ్వాసం, ముందుచూపు, అభివృద్ధి,సేవా కార్యక్రమాలు ఎమ్మెల్యే ఏలూరిపై చేసిన కుట్రలను తిప్పుకొట్టి ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించారు.

- సిట్ ఏర్పాటుతో వైసీపీ నేతల వెన్నులో వణుకు :

రాష్ట్ర ప్రభుత్వం పర్చూరు నియోజకవర్గంలో ఫాం-7 దరఖాస్తుల అక్రమ వ్యవహారంపై సిట్ బృందం ఏర్పాటు చేయడంతో వైసీపీ అక్రమార్కుల వెన్నులో వణుకుపుడుతుంది.ఫాం-7 దరఖాస్తులు చేసిన పలువురులో భయాందోళన మొదలైంది.అధికార మదంతో అక్రమార్కుల మాట విని నిజమైన ఓటర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించేందుకు దరఖాస్తులు చేశారు.త్వరలో అక్రమార్కులపై సిట్ పంజా విప్పనుంది.

హోంగార్డుల బదిలీల్లో ప్రభుత్వం జాప్యం వీడాలి

విశాలాంధ్ర - కనిగిరి : రెండు తెలుగు రాష్ట్రాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి హోంగార్డులను సొంత రాష్ట్రాలకు బదిలీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతల ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు విధులలో చేరి విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులను రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత వారి సొంత రాష్ట్రాలకు బదిలీ చేయడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విధులలో చేరిన హోంగార్డులను మాత్రం సొంత రాష్ట్రాలకు బదిలీ చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలుగా ఏర్పడి 11 సంవత్సరాలు కావస్తున్న తెలంగాణలో హోంగార్డులుగా విధులు నిర్వహిస్తున్న ఏపీకి చెందిన హోంగార్డుల్ని అలాగే ఆంధ్రప్రదేశ్ లో విధులు నిర్వహిస్తున్న తెలంగాణకు చెందిన హోంగార్డులను సొంత రాష్ట్రాలకు పంపించమని ప్రభుత్వాన్ని హోంగార్డులు కోరుతున్న ఇప్పటివరకు సొంత రాష్ట్రాలకు బదిలీ చెయ్యలేదని. ప్రభుత్వం వెంటనే స్పందించి హోంగార్డుల బదిలీలకు చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డికి సంబంధిత అధికారుల ద్వారా సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని అర్జీని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచవల్లి పూర్ణచంద్ర రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కుమార్, తదితరులు పాల్గొనడం జరిగింది.

రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

వ్యవసాయ అధికారి నిర్మలా కుమారి

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని బింగినపల్లి మరియు ఊళ్ళపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ నిర్మలాకుమారి మాట్లాడుతూ మండలంలోని ప్రతి రైతు ప్రభుత్వం నుంచి అందే పథకాలు క్రమం తప్పకుండా అందాలంటే 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యను కచ్చితంగా కలిగి ఉండాలని తెలియజేశారు. భవిష్యత్తులో వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాలంటే ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని పేర్కొన్నారు. సింగరాయకొండ మండలంలోని సొంత పొలం కలిగిన ప్రతి రైతు స్థానిక రైతు సేవా కేంద్రాలలో నమోదు చేయించుకోవలసినదిగా గత కొన్ని రోజులుగా మండలంలోని అన్ని గ్రామాలలో ఈ నమోదు కార్యక్రమం జరుగుతున్నట్లుగా తెలియపరిచారు. ప్రస్తుతానికి సింగరాయకొండ మండల పరిధిలోని గ్రామాలలో ఇప్పటివరకు 3060 మంది రైతులను నమోదు చేయడం జరిగిందని మిగిలిన రైతులు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి సుధాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ జహీర్, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీ లక్ష్మీ, శివ పార్వతి గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

చెత్త నుండి సంపద తయారీ శిక్షణా కేంద్రంగా పామూరు

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండల కేంద్రమైన పామూరు పట్టణంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రం శిక్షణ కేంద్రముగా అభివృద్ధి చేసే కార్యక్రమాలు రూపొందుకున్నాయని పంచాయతీ కార్యదర్శి జి అరవింద రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశముల ప్రకారము చెత్త నుండి సంపద తయారీ శిక్షణ కేంద్రంలో త్వరలో జరుగు శిక్షణకు కనిగిరి డివిజన్ లోని అన్ని మండలాల నుండి హరిత రాయబారులు, ఎంపీడీవోలు, విస్తరణాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు హాజరవుతారు. ఇంటింటి నుండి చెత్త సేకరణ ఆవశ్యకత గురించి , రెండవ దశ చెత్త విభజన గురించి, ప్లాస్టిక్ వ్యర్థముల నిర్వహణ, పనితీరుకు సంబంధించిన శిక్షణ ఇవ్వనున్నారు. కేంద్రం పూర్తిస్థాయి పనితీరుతో నిర్వహించబడుటకు, ఆహ్లాదకర వాతావరణము ఉండే విధంగా తీసుకొనవలసిన చర్యల గురించి, జిల్లా రిసోర్స్ పర్సన్స్ ఐ.రాఘవరావు, పి.చక్రధర్ రావు, జి.సురేష్ బాబు లు మంగళవారం వివరించారు. ప్రభుత్వ ఆదేశములకనుగుణంగా పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ కార్యదర్శి జి.అరవింద రెడ్డి తెలియజేసారు. ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ జి రత్న కుమార్‌తో పాటు క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నేత షేక్ హుస్సేన్ మృతి

విశాలాంధ్ర-పొన్నలూరు : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సీనియర్ నాయకులు కామ్రేడ్ షేక్ హుస్సేన్ (79) మంగళవారం అనారోగ్య కారణంతో మృతి చెందారు. ఒంగోలులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో మృతిచెందగా స్వగ్రామం పొన్నలూరు మండలం తిమ్మపాలెం మృతదేహాన్ని తీసుకువచ్చారు. ఆయన అంత్యక్రియలు బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు జరుగుతాయి. హుస్సేన్ బిలాయిలో ఉద్యోగం చేస్తున్న సమయంలో కమ్యూనిస్టు పార్టీలో చురుగ్గా పనిచేశారు. కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేస్తూ తన ఉద్యోగాన్ని సైతం వదిలేయడం జరిగింది. అనంతరం ఆంధ్రకు వచ్చినప్పటి నుండి సిపిఐ లో చురుకుగా అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. ప్రస్తుతం పొన్నలూరు మండలం తిమ్మపాలెంలో ఉంటున్నారు. తిమ్మపాలెం గ్రామంలో గతంలో హుస్సేన్ కమ్యూనిస్టు పార్టీ జెండాను ఎగరవేస్తున్నాడన్న నెపంతో అక్కడ కొంతమంది పెత్తందారులు హుస్సేన్ పై దాడి చేశారు.అలాంటి దాడులు ఎన్ని జరిగినా హుస్సేన్ చివరి వరకు సిపిఐ జండా కిందనే నడిచారు. హుస్సేన్ రెండో కుమారులు హుస్సేన్, గులాం ఇద్దరూ కమ్యూనిస్టు పార్టీలోనే పనిచేస్తున్నారు. హుస్సేన్ తన జీవన ప్రయాణంలో కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయటానికి తన శక్తి మేరకు పని చేశారు. హుస్సేన్ మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు. నిజమైన కమ్యూనిస్టుగా జీవించిన హుస్సేన్ కి కడసారి నివాళులు అర్పిస్తున్నాము.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర-ఒంగోలు : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది మంగళవారం పాఠశాల, కళాశాల విద్యార్థి నులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. వక్తృత్వ పోటీల్లో పాఠశాల, కళాశాలల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 1.సోషల్ మీడియాలో మహిళల గోప్యతకు డిజిటల్ భద్రత అవసరం, 2. ఆత్మరక్షణ అనేది ఒక ఎంపిక కాదు అవసరం. 3. మహిళలకు సురక్షితంగా పనిచేసే ప్రదేశం-వేధింపులపై మౌనాన్ని వీడడం. 4. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు సురక్షితం-సవాళ్లు మరియు పరిష్కారాలు. 5. మహిళల భద్రతకు భరోసా ఇవ్వడంలో పురుషుల పాత్ర అనే అంశంపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930, పోలీస్ కంట్రోల్ రూమ్: 9121102266 తెలియజేశారు.

రైతులు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను పొందాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రైతులు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను పొందాలని వ్యవసాయ అధికారి రంగాకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని జంగం నరసాయపల్లె, గుడిపాటి పల్లె గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి ప్రతి రైతు ఏపీ ఎఫ్ ఆర్ నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాల్సిందిగా రైతులందరికీ అవగాహన కల్పించడం జరిగింది పంట నష్టం, ఇన్సూరెన్స్ పథకాలను పొందడానికి కచ్చితంగా రైతు నమోదు సంఖ్య చేపించుకొని ఉండాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ చేపించుకొనుటకు ప్రతి రైతు తమ సమీప రైతు సేవా కేంద్రాలలో తమ వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. రైతులు రబీ సీజన్లో సాగుచేసిన పంటలను ఈక్రాప్ నమోదు, ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని కోరారు. పంట నమోదు ఈ కేవైసీ చేపించుకొనుటకు కేవలం రెండు రోజులు మాత్రమే గడువు ఉన్నదని రైతులకు వివరించారు. పీఎం కిసాన్ 19వ ఇన్స్టాల్మెంట్ నగదు జమ కాని రైతులు ఎవరైనా ఉంటే ఆర్ ఎస్ కె సిబ్బందిని సంప్రదించి సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

వరిలో అగ్గి తెగులు నివారణకు చర్యలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : వరిలో అగ్గి తెగులు గమనించినదని దాని నివారణకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. మండలంలోని కెల్లంపల్లి, పసుపుగల్లు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వరి పైరును పరిశీలించి అగ్గి తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు వివరించారు. వరి వెన్ను పొట్ట దశలో ఉందని అగ్గి తెగులు నివారణకు ట్రై సైకోజోల్ 15శాతం, 0.6 గ్రాములు లేదా ఈ సో ప్రో థామలిన్40 శాతం1.5 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పైరు పై పిచికారి చేయాలన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు గిరి, నరేంద్ర. రైతులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ బీఎంసీ వర్ధంతి

విశాలాంధ్ర-పామూరు : మాజీ జెడ్పిటిసి, మహాలక్ష్మి మిల్క్ డైరీ అధినేత దివంగత బొల్లా మాల్యాద్రి చౌదరి ద్వితీయ వర్ధంతి వేడుకలను మంగళవారం టిడిపి మండల కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బిఎంసి చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. బిఎంసి అభిమానులు పేదలకు అన్నం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సేవలు అందించిన బిఎంసి కార్యకర్తల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. అధికారం వున్నా, లేకపోయినా ముక్కుసూటిగా వ్యవహరించి ప్రజల మన్ననలు పొందిన బిఎంసి లేకపోవడం టిడిపికి తీరని లోటని కొనియాడుతూ పువ్వాడి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిఎంసి తనయుడు బొల్లా నరసింహారావు చౌదరి, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి ఆడిషనల్ ప్రభాకర్ చౌదరి, మోపాడు ప్రాజెక్ట్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు డోలా శేషాద్రి, టివికె సుబ్బారావు, ఇర్రి కోటిరెడ్డి, బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు,గుత్తి మహేష్,ఇర్రి శ్రీనివాసులు, పాలపర్తి రమణయ్య, మోసే, ఒరుగంటి సుబ్బమ్మ, మద్దిశెట్టి రమాదేవి టిడిపి నాయకులు పాల్గొని బిఎంసికి నివాళులు అర్పించారు.

మెరిట్ విద్యార్థి జయలక్ష్మికి అభినందనలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఇటీవల విడుదలైన డిగ్రీ మూడో సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో 9.61 జి.పి.ఏతో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ స్థాయిలో మూడో సెమిస్టర్ నందు మొదటి ర్యాంకర్‌గా నిలిచిన కనిగిరిలోని ఏ.ఎల్.ఎన్.ఎం అండ్ వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని మితుకుల. జయలక్ష్మిని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి హృదయ పూర్వకంగా అభినందించారు. మంగళ వారం ఉదయం సదరు కళాశాల కరస్పాండెంట్ రామన విజయ లక్ష్మి, ప్రిన్సిపాల్ ఎన్.వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి జయ లక్ష్మి వి.సి ప్రొఫెసర్ మూర్తిని ఆయన ఛాంబర్ నందు కలిసి తాను సాధించిన మార్కుల గురించి ప్రిన్సిపాల్ ద్వారా తెలియ జేశారు. వెనుకబడిన ప్రాంతమైన కనిగిరికి చెందిన జయలక్ష్మి సాధించిన అత్యుత్తమ ప్రతిభ గురించి తెలుసుకున్న వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి ఆమెకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అంతే కాకుండా ఒక జ్ఞాపికను కూడా అంద జేశారు. ఈ సందర్భంగా వి.సి ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ సదరు డిగ్రీ కళాశాలలో బి.ఎస్సీ (జువాలజీ) చదువుతున్న జయలక్ష్మి మూడో సెమిస్టర్ పరీక్షల ఫలితాలలో అన్ని విభాగాలలో అత్యుత్తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి యూనివర్సిటీ స్థాయిలో మొదటి ర్యాంకును పొందినట్లు ఆయన ప్రశంసించారు. జయలక్ష్మిని ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఆదర్శంగా తీసుకొని భవిష్యత్‌లో అత్యుత్తమ ఫలితాలను సాధించి యూనివర్సిటీకి తద్వారా విద్యాబుద్ధులు అందించిన కళాశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని సూచించారు. మెరిట్ విద్యార్థిని జయలక్ష్మిని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సి.ఈ డాక్టర్ కే.వి.ఎన్.రాజు, ఏ.సి.ఈ డాక్టర్ అంచుల భారతీ దేవి,పి.జి.కోఆర్డినేటర్ (నాన్ కాన్ఫిడెన్షియల్ విభాగం) డాక్టర్ ఆర్.శ్రీనివాసులు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎల్.ఎన్.ఎం అండ్ వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల యాజమాన్యం తోబాటు కళాశాల అధ్యాపకుడు హనోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోలీస్ బందోబస్తు

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. పరీక్ష వ్రాసే విద్యార్థులు ఎలాంటి సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పరీక్షలు జరిగే సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకున్నారు. పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్దనైనా ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే డయల్ 112/100 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266కు సమాచారం అందించాలన్నారు.

మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-ఒంగోలు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రకాశం జిల్లా యన్ జి జీవో సంఘం ఆధ్వర్యంలో మార్చి, 5, 6వ తేదీలలో ప్రకాశం జిల్లాలోని మహిళా ఉద్యోగులకు క్రీడలు, సాంస్కృతిక పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా ఉద్యోగులు అందరు పాల్గొని క్రీడలు విజయవంతం చేయ వలసిందిగా కోరారు. క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన ఉద్యోగినులకు ప్రకాశం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఏడో తారీఖున బహుమతి ప్రధానోత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమాలకు ప్రకాశం జిల్లా ఎస్పీ, ఇతర జిల్లా అధికారులు పాల్గొంటున్నారు. కావున జిల్లాలోని మహిళా ఉద్యోగులందరూ ఈ మూడు రోజులలో క్రీడలలో పాల్గొన్నారు.

మూల రక్తకణాలు దానం చేసి పాప ప్రాణం కాపాడిన 'క్విస్' విద్యార్థి

అభినందించిన 'క్విస్' యాజమాన్యం

విశాలాంధ్ర-ఒంగోలు : చదువులోనే కాదు సామాజిక సేవలో సైతం క్విస్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఎప్పుడూ ముందే ఉంటారు. విద్యాబుద్ధులే కాదు సమాజానికి ఉపయోగపడే ఎన్నో మంచి విషయాలు బోధిస్తారు క్విస్ కళాశాలలో. అదే సామాజిక స్ఫూర్తితో క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ బీఎస్ రెండో ఏడాదిలో చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ దోనపాటి సుబ్బారెడ్డి ఒక నిండుప్రాణాన్ని నిలబెట్టారు. హైదరాబాద్‌లోని బసవ తారకం ఆసుపత్రిలో క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆరేళ్ల చిన్నారి చికిత్స కోసం మూల రక్తకణాలను ఇచ్చి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడేశారు. సుబ్బారెడ్డి చేసిన ఈ మంచి పనిని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి అభినందించారు. సుబ్బారెడ్డి తన రక్తకణాలను ఇచ్చేందుకు ఒప్పుకున్న అతని తల్లిదండ్రులు వెంకటరత్నమ్మ, నరసారెడ్డిని కూడా కళ్యాణ్ చక్రవర్తి అభినందించారు. ఇలాంటి అవకాశం చాలా అరుదుగా దక్కుతుందని అది సుబ్బారెడ్డికి దక్కిందని అన్నారు. ఈ విషయంపై అవగాహన కలిగి, హైదరాబాద్ వెళ్లి డొనేట్ చేసి రావడం గొప్ప విషయం అని కొనియాడారు. ప్రతి ఒక్కరు రక్తదానం, కణాల దానంపై అవగాహన కలిగి ఉండాలని, అది ఒక నిండుప్రాణాన్ని కాపాడుతుందని అన్నారు. సామాజిక కార్యక్రమాల్లో క్విస్ విద్యార్థులు ఎప్పుడూ ముందుంటారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. రక్తకణాలను దానం చేసిన సుబ్బారెడ్డికి ధాత్రి బ్లడ్ స్టెమ్ డొనేషన్ వారు ప్రశంస పత్రం అందించారు. ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు సైతం సుబ్బారెడ్డి కుటుంబానికి, క్విస్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. సుబ్బారెడ్డి చేసిన ఈ గొప్ప పనిని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వై.వి. హనుమంతరావు, సీఎస్ బీఎస్ హెచ్ వోడీ డాక్టర్ సునీతారాణి అభినందించారు. కార్యక్రమంలో క్విస్ కళాశాల కల్చరల్, ఎన్ ఎస్ ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్, ఎన్ ఎస్ ఎస్ కో - ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వం కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో మంగళవారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అధ్యక్షతన సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ సాని కొమ్ము వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వం కార్డులు పంపిణీ చేయడం జరిగింది. వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో టీడీపీ సభ్యత్వం కార్డులు పూర్తిగా పంచడం పూర్తయిందని వారు తెలిపారు. బూత్ కన్వీనర్ కనకరాజు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షేక్ జిలాని భాష, గ్రామ పెద్దలు వెంకట్రామిరెడ్డి, ప్రభుదాసు, గౌతమ్, దేవవరం, బ్రహ్మనాయుడు, గురవయ్య, దత్తాత్రేయ, పగడాల రాజమోహన్ రెడ్డి, మేడ బలిమి వెంకటేశ్వర్లు, గోనుగుంట్ల నరసింహ, ఆంధ్ర హరీష్ యాన్, రాతి తిరుపతయ్య, చిరంజీవి, ఏహేమియా, సుమిత్ సాయిలను మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి వారిని అభినందించడం జరిగింది.

నేడు వెలిగొండ దేవస్థానం ఆవరణలో బహిరంగ వేలం పాటలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గార్లదిన్నె పంచాయితీలో గల వెలిగొండ క్షేత్రంలో ఈనెల 13వ తేదీ 25వ తేదీ వరకు జరిగే వెలుగొండ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని, నేడు అనగా ఈ నెల 5వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు వెలుగొండ దేవస్థానం ఆవరణలో బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఈదులు చెన్నకేశవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాటలు కందుకూరు దేవాదాయ ధర్మాదాయ శాఖల పరిశీలకుల సమక్షంలో ఆయా శాఖల ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు లోబడి వేలంపాటలు జరుగుతాయని అన్నారు. బ్రహ్మోత్సవాలలో కొబ్బరి కాయలు అమ్ముకొనుటకు హక్కు కొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు, తలనీలాలు పోగు చేసుకునే హక్కు కోసం బహిరంగ వేలంపాటలు జరుగుతాయన్నారు. పాటలో పాల్గొనేవారు ముందుగా10000 రూపాయలు ధరావత్ చెల్లించి పాటలో పాల్గొనాలని, పాటలు పూర్తయిన వెంటనే మొత్తం సొమ్మును ఒక సంవత్సరంనకు పూర్తిగా చెల్లించాలన్నారు. దేవస్థానం నకు సంబంధించి ఎటువంటి లావాదేవీలు ఉన్నవారు కానీ ,పాత బకాయిలు ఉన్నవారు కానీ పాటలలో పాల్గొని రాదని వారు కోరారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని చినారికట్ల గ్రామంలో సర్పంచ్ అనురాధ పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ పనులను కనిగిరి డివిల్పిఓ హనుమంతరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని ,గ్రీన్ అంబాసిడర్లు ఇంటింటికి వెళ్లి పొడి చెత్త తడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌లకు తరలించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యులు జి.వెలుగొండయ్య, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

యాదవ స్థానాలు యాదవులకే ఇవ్వాలి

గోపీకృష్ణ యాదవ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిలో ప్రస్తుతం ఖాళీ అవుతున్న 5 స్థానాలలో రెండు స్థానాలు (యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి) యాదవులు ప్రాతినిధ్యం వహిస్తున్నవని, ఆ స్థానాలు తిరిగి యాదవులకే కేటాయించాలని మంగళవారం ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ అధ్యక్షుడు చిరుమామిళ్ళ గోపీకృష్ణ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఒంగోలులోని స్థానిక జేఏసీ కార్యాలయంలో జరిగిన నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూగత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అత్యధిక శాతం యాదవులు మద్దతు తెలపడం ఒక ముఖ్య కారణం కాగా, ఆది నుండి బీసీలలో అత్యధిక జనాభా కలిగిన యాదవులు తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న విషయం పార్టీ నాయకత్వము గుర్తు పెట్టుకోవాలని కోరారు. టిడిపి పార్టీకి తమ యాదవ సంఘీయులు అందించిన సేవలు, అందిస్తున్న కొత్త,పాత యాదవ నాయకులు ఏంతో మంది శాసనమండలి స్థానంపై ఆశాభావంతో ఉన్నారన్నారు. దామాషా ప్రకారం చట్ట సభల్లో సీట్లు ఎలాగో ఇవ్వడం లేదు, ఖాళీ అవుతున్న మా స్థానాలనే పార్టీలో క్రియాశీలకంగా ఉన్న, పార్టీ విజయానికి సహకరించిన టిడిపి యాదవ నేతలకు కేటాయించాలని తమ డిమాండ్ సమంజసమని గోపీకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. అంతే కాక ప్రత్యేకంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో అప్పటి శాసనమండలి సభ్యులు బచ్చుల అర్జునుడు ఆకస్మిక మరణం తర్వాత జిల్లాలో ఇంకో యాదవునికి అవకాశం ఇవ్వాల్సిన బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం మీద ఖచ్చితంగా ఉందన్నారు. కానీ అప్పుడు అలా జరగలేదన్నారు. కనీసం ఇప్పుడైనా భర్తీ చేయాలనుకుంటున్న 5 ఎమ్మెల్సీ స్థానాలలో రెండు స్థానాలు యాదవ్ జాతి నుంచి ఉన్న టిడిపి నేతలకు ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా నామినేటెడ్ పదవులను ఇచ్చి పార్టీ లో కష్టపడ్డ యాదవులకు న్యాయం చేయవలసినదిగా, యాదవులకు సముచిత స్థానం కల్పించాలని, రాజధాని ప్రాంతంలో "యాదవ భవన్" నిర్మాణానికి స్థలం కేటాయించాలని సంఘాలకు అతీతంగా తెలుగుదేశం అధిష్టానాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావుకి విజ్ఞప్తి చేశారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర-అద్దంకి : ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తే మరణాలు తగ్గించడం సాధ్యమవుతుం దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయ అన్నారు. ఆశా డే పురస్కరించుకొని మంగళవారం స్థానిక గురకాయ పాలెంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను డీఎం హెచ్‌వో సందర్శించారు. ఈ సందర్భంగా డీఎం హెచ్‌వో మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యా వ్యవస్థలు, సామాజిక కార్యకర్తలు సమన్వయంతో కృషి చేస్తే హెచ్ఐవి ఎయిడ్స్‌ను సమాజం నుండి పూర్తిస్థాయిలో నిర్మూలి ంచడం సాధ్యమవుతుందన్నారు. ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రూపొందించిన మీకు తెలుసా అవగాహన కార్యక్రమాల నివేదికను డిఎంహెచ్‌వో ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెల్త్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సాగర్, వైద్యాధికారి డాక్టర్ జయసింహ, హెల్త్ టిబి ప్రోగ్రాం మేనేజర్ సిహెచ్ కోటేశ్వరరావు, అవుట్రిచ్ వర్కర్లు దుర్గ, కరుణ, సామ్రాజ్యం, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 47 మంది గైర్హాజరు

విశాలాంధ్ర - అద్దంకి : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు మంగళవారం అద్దంకిలో ప్రశాంతంగా జరిగాయి. మూడు సెంటర్లలో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 1,064 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావలసి ఉండగా 1,017మంది విద్యార్థులు హాజరయ్యారు. 47మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

విశాలాంధ్ర-అద్దంకి : పట్టణానికి చెందిన కొండ పాటూరి సుమతి (75) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా రోటరీ క్లబ్ సీనియర్ రొటేరియల్ జ్యోతి చంద్రమౌళి రోటరీ అవయవ దాన డైరెక్టర్ చుండూరి మురళి తదితరులు నేత్ర దాన ప్రాముఖ్యతను మృతురాలి కుమారుడు గంగాధరరావుకి వివరించి వారి సమ్మతితో పెదకాకాని శంకర నేత్రాల యానికి సమాచారం ఇవ్వగా డాక్టర్ బిపిన్ బృందం మృతురాలి కార్నియాలను సేకరించి నేత్రాలయానికి తరలించారు. మరణానంతరం కూడా ఇద్దరికీ దృష్టిని ప్రసాదించిన మృతురాలు సుమతి ధన్యురాలని రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అధ్యక్షులు చప్పిడి వీరయ్య పేర్కొన్నారు.

వేరుశనగలో వేరు కుళ్లు తెగులు నివారణ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వేరుశనగలో వేరు కుళ్ళు తెగులు అక్కడక్కడ కనిపిస్తుందని బాపట్ల జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ సయ్యద్ అక్తర్ హుస్సేన్ అన్నారు. మంగళవారం మండలంలోని కావూరు, ఆరుంబాక గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మినుము, వేరుశెనగ పైర్లను పరిశీలించారు. వేరుశనగలో ఉన్న వేరు కుళ్ళు తెగులు నివారణకు ట్రైకోడెర్మా విరిడి ఫార్ములేషన్‌ను రెండు కిలోలు, పశువుల ఎరువు 90 కిలోలు, వేప పిండి 10 కిలోలు కలుపుకొని 15 రోజుల తర్వాత విత్తె ముందు పొలంలో వేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితిలో తెగులు సోకిన మొక్కలు తీసివేసి చుట్టూ నేలను 0.1శాతం కార్బన్డిజం లేదా 0.3శాతం మాన్క జట్ మందులతో తడిచేలా పిచికారి చేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారి ఏ.మహేష్‌బాబు మాట్లాడుతూ ఈ కేవైసీ ఈనెల 5వ తేదీ వరకు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పద్మజ, చైతన్య, రైతులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో చిన్నారుల ఎదుగుదల

విశాలాంధ్ర- యద్దనపూడి : బాల్యంలో బాల బాలికలకు పౌష్టికాహారం అందజేస్తే చిన్నారులు ఆరోగ్యంగా ఎదుగుతారని సిడిపిఓ జి.సుభద్ర సూచించారు. మండలంలోని పెద్దివారిపాలెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో జరిగిన వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై య్యారు. హెల్దీ ఉమెన్, హ్యాపీ ఉమెన్ కార్యక్రమం నిర్వహించి వంటకాలు తయారుచేసి తినిపించారు. తల్లులకు వంటలు చేసే విధానం చూపించారు. పాఠశాల బాలబాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వ్యక్తి గత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. సూపర్వైజర్ సిహెచ్ సుజాత, కే.వెంకట్రావు, కే.వీరరాఘవులు, అనిల్, సునీత, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు

విశాలాంధ్ర - పర్చూరు : మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉధృతిని తగ్గించడానికి సస్యరక్షణ చర్యలు రైతులు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మండలంలోని దేవరపల్లి, ఇనగల్లు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ మొక్క జొన్న పంటలో రైతులు తప్పని సరిగా కత్తెర పురుగు ఉధృతిని తగ్గించుకోవడానికి ముందు జాగ్రత్తగా రైతులు సహజ పద్ధతిలో వేప నూనెను కూడా పిచికారీ చేసి గ్రుడ్డు పొదగ కుండా కత్తెర పురుగుని అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మొక్క జొన్న విత్తిన 15-20 రోజుల లోపు లింగాకర్షక బుట్టలు ఒక ఎకరాకు 6-8 పెట్టుకోవాలి అని రైతులకు సూచించడం జరిగింది. కత్తెర పురుగుకి సంబంధించిన లార్వా మొదట ఆకులపై ఆకులు తింటూ మొక్క జొన్న మొవ్వు లోనికి ప్రవేశించి అధిక నష్టాన్ని కలుగజేస్తుందన్నారు. రైతులు కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా స్పైనె టోరం మందును పిచికారీ చేసిన ఫలితం ఉంటుందని వ్యవసాయ అధికారి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్, రైతు సేవ సిబ్బంది ఝాన్సీ, మెహరుని, ఎంపీటీసీ రవిచంద్ర, రైతులు పాల్గొన్నారు.

సేంద్రియ చిరుధాన్యాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జొన్నలు, సజ్జలు, రాగులు వంటి చిరుధాన్యాలను ఆధునిక సేంద్రియ పద్ధతుల ద్వారా పండించడంలో రైతులకు అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనరాణి తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ చిరుధాన్య దిగుబడిని సాధించే రీతిగా రైతులను చైతన్యవంతం చేయడానికి హైదరాబాదులోని జాతీయ చిరుధాన్యాల ఉత్పత్తి కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయబడిందన్నారు. ఎక్కువ పోషక విలువలు కలిగి ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే చిరుధాన్యాల సాగు ఆధునిక సమాజానికి ఎంతో మేలును చేకూరు స్తుందని, దాని అవసరాన్ని గుర్తించి, ఆ సాగుపట్ల అవగాహన పెంపొందించేందుకు ఆసక్తి గల కొందరు రైతులను ఎంపిక చేసి ఆ సదస్సులో పాల్గొనేందుకు బాపట్ల వ్యవసాయ కళాశాల అవకాశం కల్పించింద న్నారు. రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సులో ఈ ప్రాంత రైతులు పాల్గొని చిరుధాన్యాల పంటల ఉత్పత్తి, నాణ్యతపై అవగాహన పెంచుకొన్నారన్నారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక, ఉత్పత్తి, తీసుకోవలసిన జాగ్రత్తలు, చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడంలోని ఆవశ్యక తను తెలియజేసేందుకు ఈ సదస్సు దోహదపడిం దన్నారు. ఈ సదస్సులో వ్యవసాయ కళాశాల తరపున ప్రొఫెసర్ డాక్టర్ లాల్ అహమ్మద్ మొహమ్మద్ ఆధ్వర్య ంలో డాక్టర్ జి.వినయ్ కుమార్, డాక్టర్ ఎన్.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

విశాలాంధ్ర - వేమూరు : అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం బలిజేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బలిజేపల్లి గ్రామానికి చెందిన రైతు వేజెండ్ల పూర్ణ చంద్రరావు(70) పొలంలో మొక్కజొన్న పంటకు నీరు పెట్టడానికి వెళ్ళగా సోమవారం సాయంత్రం మోటార్ పంపు షెడ్డు వద్ద మృతి చెందాడు. మృత దేహం పై చెవి దగ్గర, కంటి పైన, ముక్కు వెంట రక్తం గాయాలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది అన్నారు. మృతుడు పూర్ణచంద్రరావుకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పొలంలో నీళ్లు పెట్టడానికి వెళ్ళిన వుడు కాలు జారి రాయి మీద పడి ఉంటారని ఆ గాయాల వల్ల చనిపోయి ఉంటాడని లేదా ఇతర ఏమైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేమూరు ఎస్సై రవికృష్ణ తెలియజేశారు. మృతుని రెండో కుమారుడు ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - అద్దంకి : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.విజయమ్మ వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం ఆమె పట్టణంలోని యూపిహెచ్‌సి గాజులపాలెం సెంటర్ ను సందర్శించారు. వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. పట్టణంలోని పలు ప్రైవేట్ వైద్యశాలల్లో ఉన్న స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి జయసింహ, డాక్టర్ హేమ మాధురి, ఎంపీఈహెచ్ఈఓ నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

భగళాముఖి అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్

విశాలాంధ్ర-బాపట్ల : పిట్టలవానిపాలెం మండలం చందోలు లోని శ్రీభగళా ముఖి అమ్మవారి దేవస్థానం లోని భగళాముఖి అమ్మవారిని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మంగళవారం దర్శించుకున్నారు. ప్రాచుర్యం పొందిన దేవస్థానం కావడంతో కలెక్టర్ అక్కడికి చేరుకున్నారు. భగళాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన వెంట ఆర్డీవో పి.గ్లోరియా, ఆర్అండ్‌బి డిఈ అరుణ కుమారి తదితరులు ఉన్నారు.

కొరిశపాడు మహిళా సంఘ నాయకులు బీజేపీలో చేరిక

విశాలాంధ్ర-కొరిశపాడు : మేదరమెట్ల గ్రామానికి చెందిన మహిళా మండలి నాయకురాలు బలుమూరి మాధవి ఆధ్వర్యంలో 10 కుటుంబాలు ఆయా పార్టీల నుంచి మంగళవారం విజయవాడలోని రాష్ట్ర బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీలో చేరారు. రాష్ట్ర భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు మాజీ కేంద్రమంత్రి రాజమండ్రి ఎంపీ పురందే శ్వరి వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అశోక్, భవనారాయణ, పల్లపోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గుడ్డికాయలంకలో నవోదయం 2.0పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - రేపల్లె : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా మండలంలో గుడికా యలంక గ్రామం సి కేటగిరీలో ఉన్నందున నాటు సారా రహిత గ్రామంగా చేయడానికి గ్రామ సచివాలయంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లు,రేపల్లె ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ దివాకర్,ఎస్సై రాజశ్రీ,ఎన్‌ఫోర్స్మెంట్ సీఐ రామారావు, గుడ్డి కాయలంక పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, గ్రామీ ఆర్వో హరీష్, మహిళా పోలీస్ శ్రావణి,పేరం విష్ణు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు. తదుపరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సందర్శించి సిబ్బందికి నవోదయం 2.0 కార్యక్రమం, ఎక్సైజ్ శాఖ క్రైమ్‌పై తగిన ఆదేశాలు జారీ చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై రాజశ్రీ తెలిపారు.

కందులు మద్దతు ధరకు కొనుగోలు

విశాలాంధ్ర - అద్దంకి : కందులు మద్దతు ధర క్వింటా రూ.7550లకు కొనుగోలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కే.వెంకటకృష్ణ తెలిపారు. మంగళవారం మండలంలోని వెంపరాల,చక్రాయపాలెం గ్రామాలలో ఈవో వెంకటకృష్ణ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ రబీ ఈ పంట నమోదు పూర్తి అయిందని జాబితాలను రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. పంట నమోదులో పొరపాటులు జరిగి ఉంటే ఈనెల 15 లోపు సవరణలు చేసుకోవచ్చన్నారు. పొలం ఉన్న ప్రతి రైతు విశిష్ట సంఖ్యను పొందాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రేణుక,గ్రామ వ్యవసాయ సహాయకులు శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర - బాపట్ల : మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలు,కళాశాలలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. సోషల్ మీడియాలో మహిళల గోప్యతకు డిజిటల్ భద్రత అవసరం,ఆత్మరక్షణ అనేది ఒక ఎంపిక కాదు అవసరం,మహిళలకు సురక్షితంగా పనిచేసే ప్రదేశం,వేధింపులపై మౌనాన్ని వీడడం, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు సురక్షితం, సవాలు వాటి పరిష్కారాలు, మహిళల భద్రతకు భరోసా ఇవ్వడంలో పురుషుల పాత్ర అనే అంశాలపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేయనున్నారు. మహిళలు సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో సాధించిన ప్రగతిని గురించి అవగాహన కల్పించడం, మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలను తెలియజేయడం,అలాగే మహిళల శక్తిని, మానసిక స్థైర్యాన్ని,స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకొని ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

సునీల్ కుమార్‌ను సస్పెండ్ చేయడం కక్ష సాధింపు చర్య

విశాలాంధ్ర - పర్చూరు : ఇండియా మిషన్ వ్యవస్థాప అధ్యక్షులు పివి సునీల్ కుమార్ కక్ష సాధింపు ధోరణితో కూటమి కుట్రలో భాగంగా సస్పెండ్ చేయడాన్ని అంబేడ్కర్ ఇండియా మిషన్ బాపట్ల జిల్లా ఆర్గనైజర్ చింత సురేష్ బాబు ఖండించారు.బాపట్ల కార్యవర్గ సభ్యులతో కలిసి చేసిన నిరసన ప్రదర్శనలో వక్తలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దళితులపై దాడులు చేసినవారిని, బాబాసాహెబ్ అంబేడ్కర్ అవమాన కరంగా మాట్లాడినవారిని ఉపేక్షిస్తూ, కనీస చర్యలు కూడా తీసుకోని కూటమి ప్రభుత్వం అంబేడ్కర్ ఇండియా మిషన్ ద్వారా బహుజనుల్లో చైతన్యాన్ని నింపుతూ అటు ఉద్యోగ బాధ్యతలు, ఇటు సామాజిక బాధ్యతలను సమతూకంతో నిర్వహిస్తూ తనదైన శైలిలో ఉన్నత విలువలను కాపాడుతున్న పీవీ సునీల్ కుమార్ అసత్య ఆరోపణలు సాహిత్యం కాదన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి మెమో రాండం సమర్పించారు. సునీల్ కుమార్ తీసుకున్న అక్రమ చర్యలను వెంటనే ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలను చవిచూడాల్సి ఉంటుందని, ఎన్నికల్లో కూటమికి తగిన శాస్తి చేస్తామని హెచ్చరించారు. గేరా స్వరాజ్, జూపూడి రోశయ్య,మొద్దు రాంబాబు, కూరాకుల కిరణ్ కుమార్, నల్లిగులు ప్రకాష్‌పిల్లి జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరిశా వెంకటేశ్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర బాపట్ల టౌన్ : దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ పరిశా వెంకటేశ్‌కి మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాజీ సైనికులుతో కలసి ఘన నివాళులర్పించారు. యుద్ధ విన్యాసాలలో భాగంగా రాజస్థాన్‌లో జరిగిన ఫీల్డ్ ఫైరింగ్‌లో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన పిట్టలవాని పాలెం గౌడపాలెంకు చెందిన అమర సైనికుడు స్వర్గీయ పరిశా వెంకటేశ్ యొక్క పెద్ద ఖర్మ కార్యక్రమంలో పాల్గొని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వెంకటేశ్ సోదరుడు ఆర్మీ జవాన్ పరిశా గోపీకృష్ణ, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ అధ్య క్షులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు సీహెచ్ వి.కృష్ణారావు, నివాళులర్పించారు.

విద్యార్థి దశ నుండే మహిళా సాధికారత సాధించాలి

విశాలాంధ్ర - పర్చూరు : మహిళా సాధికారత వారోత్సవాలు స్థానిక శాతవాహన హై స్కూల్‌లో మంగళవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, పాఠశాలలో మహిళ సాధికారత వారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పర్చూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాల్యాద్రి విచ్చేసి మహిళా సాధికారత గురించి వివరిస్తూ ఆడపిల్లల విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని,ఎటువంటి సంక్లిష్ట పరిస్థితులను అయినా ఎదుర్కొనేలా ఎదగాలని వివరించారు. స్కూల్ కరస్పాండెంట్ తేళ్ల రాము మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్నారని,మొదటి మహిళా ఐపీఎస్ కిరణ్ బేడీని ఆదర్శంగా తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్‌బోస్,ఉపాధ్యాయులు పాల్గొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని కలిసిన మోర్ల కృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : బిజెపి ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకుని వెళుతూ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ పార్టీకి అండగా ఉంటున్న బాపట్ల జిల్లా బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ మోర్ల కృష్ణ ప్రసాద్ మంగళవారం రాష్ట్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి దుశ్శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజే శారు. పురందేశ్వరితో మాట్లాడుతూ పార్టీ విధి విధానాలు,బిజెపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గూర్చి కృష్ణ ప్రసాద్ క్షుణ్ణంగా వివరించారు. సోషల్ మీడియా ద్వారా సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందేలా కృషి చేయాలని,పురందేశ్వరి కోరినట్లు కృష్ణ ప్రసాద్ చెప్పారు.

2900 రైతులకు గుర్తింపు సంఖ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని గవినివారి పాలెం, వాడరేవు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించారు.రైతు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి మండల వ్యవసాయ అధికారి ఐ.సుమతి అవగాహన కల్పించారు. మండలంలో 2900 మందికి రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసినట్లు తెలిపారు.రైతు గుర్తింపు సంఖ్యతో ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందవచ్చున్నారు. రైతులు ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధానిత ఫోన్ నెంబర్, భూమి రికార్డుల వివరములతో రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి గుర్తింపు సంఖ్య పొందవచ్చునని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు లాలం రమ్య, ఎం.రమేష్, రైతులు పాల్గొన్నారు.

రైల్వేలైన్ నిర్మాణ పనుల్లో ఇల్లు కోల్పోయే వారికి

నష్టపరిహారం చెల్లించాలి

• ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్

విశాలాంధ్ర – కనిగిరి: నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనుల్లో నివాసాలు కోల్పోతున్న పేదవారికి ప్రజా సంఘాలు అండగా నిలిచాయి. రైల్వే లైన్ నిర్మాణ పనుల్లో భాగంగా నివాసాలు కోల్పోతున్న బాధితులు మంగళవారం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎమ్మార్వో రవి శంకర్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జీపీ రామారావు మాట్లాడుతూ 25 ఏండ్లుగా ప్రభుత్వం ద్వారా నివాస పట్టాలు పొంది బాధితులు ఆ ప్రాంతంలో నివాస ఆవాసాలు ఏర్పాటు చేసుకొని కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం రెవెన్యూ సిబ్బంది జెసిబిని తీసుకువెళ్లి ఇల్లు కూలగొట్టే ప్రయత్నం చేయడం అన్యాయమైన చర్య అని అన్నారు. ఉన్నపలంగా వారి గృహాలను కూల్చివేస్తే వారంతా రోడ్డున పడతారన్నారు. అధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు నష్ట పరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పీవీ శేషారావు మాట్లాడుతూ బాధితులకు నష్టపరిహారం అందిం చిన తర్వాతే ఆ ప్రాంతంలో రైల్వే పనులు ప్రారంభించాలని తెలిపారు. నష్టపరిహారం చెల్లించకుండా బాధితులను భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా ఇల్లు ఖాళీ చేయించే ప్రయత్నాలు అధికారులు, ప్రభుత్వం మానుకోవాలన్నారు. నివాసాలు కోల్పోతున్న బాధితులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నష్టపరిహారం చెల్లించమని అధికారుల చుట్టూ తిరుగుతున్నామ న్నారు. ప్రతి సోమవారం జరిగే స్పందన (గ్రీవెన్స్) కార్యక్రమంలో పలుమార్లు కలెక్టర్లకు వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. ఎవరు మా గోడు పట్టించుకోలేదని ఇప్పుడు ఉన్నఫలంగా మా నివాసాలు కూల్చివేస్తే మా కుటుంబాలతో రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కూలి పని చేసుకుంటూ

రూపాయి రూపాయి కూడా పెట్టి ఇల్లు నిర్మించుకున్నామన్నారు. ఇప్పటికిప్పుడు నూతన గృహాలు నిర్మించుకునే స్తోమత లేదని దయచేసి మాకు నష్టపరిహారం అందించాలని ఎమ్మార్వో కు వారి గోడు వెళ్లబుచ్చుకున్నారు. ఎమ్మార్వో రవిశంకర్ మాట్లాడుతూ మీ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని అలాగే సమస్యను ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. సిపిఐ మండల కార్యదర్శి జి పి రామారావు, ఏఐటీయూసీ నాయకులు పీవీ శేషారావు, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, బీసీ సంఘం ఐక్యవేదిక నాయకులు టి తిరుపతిరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ పవన్ కుమార్, అంబటి నాగరాజు, అంబటి వెంకటేశ్వర్లు, అంబటి శ్రీనివాసులు, ఇండ్ల మాలకొండ రాయుడు, పెరంగుడిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-వెలిగండ్ల : మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2023 -2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీ బృందాలుగా పది రోజులుగా ఐదు బృందాలు ఏర్పడి గ్రామాల్లో జరిగిన పనులను కూలి వేతనాలను పరిశీలించారు. అనంతరం తగిన నివేదికను తయారుచేసి మంగళవారం ప్రజావేదికలో సమర్పించారు. ఈ సామాజిక వేదిక ప్రిసైడింగ్ అధికారిగా డ్వామా పిడి జోసఫ్ కుమార్ కు విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పనుల్లో జరిగిన కూలి రేట్లలో తేడా వచ్చిన సహించేది లేదని ఎట్టి పరిస్థితిలో ఉపాధి హామీ పనులు సక్రమంగా జరగాలని గ్రామాలలోని ఉపాధి హామీ పనులకు వస్తున్న కూలీలకు కూలీలు సరేగా అందే విధంగా చూడాలని మెజర్మెంట్లో తేడాలు ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా, ఏపీఓ శ్రీనివాస నాయక్ ఉపాధి హామీ సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్లో తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించండి

విశాలాంధ్ర-పీసీపల్లి : చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా అన్నారు. మంగళవారం పెద అలవల పాడు అంగన్వాడి కేంద్రంలో యోగ పోషకాహార సదస్సులు సంపూర్ణ ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మూడు సంవత్సరాలు వచ్చాక పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా అనవసర ఖర్చులు పెంచుకోకుండా ప్రభుత్వ సహకారంతో అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పిస్తే పిల్లలకు మానసికంగా శారీరకంగా ధృఢత్వం పెంపొందించేలా సామాజిక విలువలు అలవర్చుకునేలా ఆటపాటలతో ఆహ్లా దంతో చక్కటి విద్యాబుద్ధులు నేర్పిస్తామని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లు ఆయాలు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

విశాలాంధ్ర-సంతనూతలపాడు : తాము నివాసం ఉంటున్న నివాస స్థలానికి పొజిషన్ సర్టిఫికేట్ ఇవ్వా లంటూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన సంఘటన మంగళవారం జరిగింది. మండలంలోని పేర్నమిట్ట హరిజనవాడ కాలనికి చెందిన తుళ్లూరి సుభాషిని మా మామ తుళ్లూరి ప్రభు దాసుకు సుమారుగా 40 ఏళ్ల క్రితం ప్రభుత్వం ఐదు సెంట్ల భూమిని ఇచ్చిం దని దానిలో అప్పటినుండి మేము నివాసం ఉన్నటు వంటి స్థలమునకు పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని జనవరి 30వ తేదీ తహసి ల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కూలీ చేసుకున్నటు వంటి మాకు కార్యాల యం చుట్టు తిరగాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నామని మాకు వెంటనే పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని నిరసన తెలుపుతూ తహసిల్దార్‌ను కోరారు.

గురుకుల పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని అమ్మనబ్రోలు బాలికల గురుకుల పాఠశాలలో 2025బి2026 విద్యాసంవత్సరంకు సంబంధించి 5వ తరగతి ప్రవేశ పరీక్ష నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె మాధవి తెలిపారు. 5వతరగతికి 80 సీట్లు 7,8 తరగతులకు సంబంధించి ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు ఆసక్తి గల విద్యార్ధులు మార్చి 31 వతేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలన్నారు ఏప్రిల్ 25 వ తేదిన ఎంట్రన్స్ టెస్టు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విమర్శలు మాని అభివృద్ధి చేయండి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే తాటి పర్తి చంద్రశేఖర్ పై చేస్తున్నా ఆరోపణలను ఖండించిన పుల్లల చెరువు వైఎస్ఆర్సీపీ మండల నాయకులు. ప్రజలు మీకు అధికారం ఇచ్చినది మీ ఇష్టమ్వెచ్చినట్లు వ్యవహరించటానికి కాదని చాపల మడుగు సర్పంచ్ సత్తి రెడ్డి అన్నారు. కూటమి నాయకులు అధికారం చేజిక్కించుకున్నాకా ప్రజ లను, ప్రతిపక్ష నేతలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజ మెత్తారు. కూటమి ప్రభుత్వంలో పింఛన్లు తప్పా ఇంకేమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు రఘు, ఉమారెడ్డి, రాములు, కోటిరెడ్డి మాట్లాడుతూ పుల్లల చెరువు మండలంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, కూటమి మండల నాయకులు ప్రోటోకాల్ గురించి మాట్లాడే ముందు మండలంలో ఉన్న సమస్యల పై శ్రద్ధ చూపాలని వారన్నారు. మండలానికి ప్రత్యేకమైన నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి తోడ్పాల న్నారు. వైసీపీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి ఎంపీడీవో ఆఫీసులో మహిళా వారోత్స వాల్లో భాగంగా మంగళవారం చిరుధాన్యాలతో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉంటాయని తల్లులకు వివరిస్తూ అంగన్వాడీ కార్యకర్తలు పలు రకాల చిరుధాన్యాలతో పిండి వంటలు చేసి ప్రదర్శించారు. ఎమ్మార్వో బ్రహ్మయ్య మాట్లాడుతూ రాబోవు కాలంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే చిరుధాన్యాలు వాడకం పెరిగిపోతుందని అన్నారు. ఎంపీడీవో రాఘవేంద్ర మాట్లాడుతూ చిరుధాన్యాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మహిళా దినోత్సవ వారోత్సవాలలో ఏర్పాటు చేశామన్నారు. ఎంపీడీవో రాఘవేంద్ర తహసిల్దార్ బ్రహ్మయ్య, మున్సిపల్ కమిషనర్ రామ కృష్ణ, అంగన్వాడి సూపర్వైజర్లు కుంచాల ప్రమీల ఆర్. పిచ్చమ్మ, కే. దేవసేన చీమకుర్తి మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

నేడు అగ్రిగోల్డ్ భూములను పరిశీలించనున్న ముప్పాళ్ల

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలోని అగ్రిగోల్డ్ భూముల్లో ఉన్న జామాయిల్ కర్రను కొంతమంది దుండగులు అక్రమంగా కొట్టి తరలించి కోట్లు సొమ్ము చేసుకుంటున్న విషయం తెలిసిందే. దీనిపై అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు నేడు జిల్లాలోని కనిగిరి నియోజకవర్గంలో ఉన్న అగ్రిగోల్డ్ భూములను పరిశీలించనున్నారు. ముందుగా పామూరులోని అగ్రిగోల్డ్ భూముల్లో ఉన్న జామాయిల్ తోటలను పరిశీలిస్తారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేస్తారు. రాష్ట్రంలో అగ్రిగోల్డ సంస్థ లక్షలాది మంది చేత డబ్బులు కట్టించుకొని బోర్డు తిప్పేసిన విషయం విదితమే. అగ్రిగోల్డ్ డబ్బులు కట్టిన బాధితులకు న్యాయం జరిగే విధంగా ముప్పాళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు, అదే విధంగా సీపీఐ నాయకులు పోరాడుతున్నారు. దీనిలో భాగంగా నేడు అసోసియేషన్, సీపీఐ ప్రతినిధి బృందం ఆ భూములను పరిశీలించి అగ్రిగోల్డ్ ఆస్తులను పరిశీలించనున్నారు. కోర్టు పరిధిలో ఉన్న ఈ భూములను ప్రభుత్వం రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. అయితే కొంతమంది దుండగులు ఆ భూముల్లో ఏపుగా పెరిగిన జామాయిల్ కర్రను కోతకోసి అక్రమంగా అమ్ముకుంటూ కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపైనే నేడు అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ అసోసియేషన్ ప్రతినిధి బృందం నేడు ఆ భూములను పరిశీలించనున్నారు.

బహిరంగ ప్రకటన

మాక్లయింటు అయిన Cholamandalam Investment and Finance Company Ltd., Guntur(HE) వారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ప్రకాశంజిల్లా, ఒంగోలు టౌను, మంగమూరు డొంక, మర్రిచెట్ల కాలనీ, డోర్.నెం.12-10-89ఎ కాపురస్తులు ఉట్లపల్లి మాల కొండయ్య గారి కుమారుడు సూర్య నారాయణ గారు ది.17-10-2024న విక్రయ దస్తావేజు నెం. 34887/2024 యస్.ఆర్.ఓ. ఒంగోలు ద్వారా షేక్ గౌస్ భాషా ఒంగోలు సిటీ వారి వద్ద నుండి క్రయం పొంది సర్వ సంపూర్ణ హక్కు భుక్తముతో అనుభవించుచున్న ఆస్తి అని, అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజులలో ఒక ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెం.2601/1997 యస్.ఆర్.ఓ ఒంగోలు గల దస్తావేజు పోయినదని, దొరకలేదని, దొరికినవారు తెచ్చి ఇవ్వగలరని తెలిపి మాక్లయింటును ఋణము కొరకు సంప్రదించి యున్నారు. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై గాని, పోయిన దస్తావేజుపై గాని ఎవరికైనా ఏవిధమైన అక్షేపణలు, కోర్టు జప్తులు, తనఖాలు ఇతర క్లయిములు వగైరాలు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 7రోజుల లోగా మాకు గాని, మా క్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారములతో తెలియజేయ గలరు. గడువులోగా ఎటువంటి క్లయిములు వగైరా రానియెడల నిష్పేచి ఆస్తిగా భావించి మా క్లయింటు సదరు ఉట్లపల్లి సూర్య నారాయణ గారికి ఋణంమంజూరు చేసెదరని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తిని గాని, మా క్లయింటు హక్కులను గాని బైండ్‌చేయజాలవు.

షెడ్యూలు:ప్రకాశం డి॥, ఒంగోలు సబ్.డి॥ యిలాకా, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన ఒంగోలు రూరల్ గ్రామ సర్వే నెం.116/1ఎ.2ర్లులో టౌన్ సర్వేయరుగారు సర్వేచేసి సి.సి. నెం.386/2024 ది.21-06-2024న కమీషనం గారు ఇచ్చిన ఎండార్స్‌మెంట్ దాఖలా సర్వే.నెం. 116/2బిలోని పాతగుంటూరు రోడ్డు, ప్రకాశం కాలనీకి చెందిన ప్లానెం.20, డోర్.నెం. 1-376/1/1,అసిస్మెంట్ నెం.1035034652లోని చ.గ.96.8లు స్తలము అందలి ఆర్.సి.సి. బిల్డింగు యావద్విశిష్ట ములతో సహా హద్దులు.తూర్పు:కారుమంచి చిన్నమ్మాయిగారి ఆస్తి, అ.28లు, దక్షిణం:గాలి కృపారావుగారిఆస్తి,అ.31లు, పడమర: పాతగుంటూరు రోడ్డు, అ.28లు, ఉత్తరం:రోడ్డు, అ.31లు.

M/s. KOTAMRAJU LAW ASSOCIATES
D.No. 87-142/1, Sambasiva Nagar, Lalpuram Road, Chuttugunta, Guntur. Cell: 9490343123

బహిరంగ ప్రకటన

మాక్లయింటు అయిన SMFG India Home Finance Company Limited వారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి బాపట్లజిల్లా & మున్సిపాలిటీ, ప్రస్తుతం అక్బర్‌పేట 2వ లైను, డోర్.నెం.4-8-34/ఎ, కాపురస్తురాలు అన్నలదాసు చిన పురుషోత్తంగారి కుమార్తెయున్నూ, కొంగల మధుబాబుగారి భార్య యున్నూ అయిన అన్నలదాసు భార్గవి గారు ది.17-02-2025న స్థిరాస్తి దఖలు దస్తావేజు నెం.1278/2025 యస్.ఆర్.ఓ. బాపట్ల ద్వారా కొంగల మధుబాబు గారి వద్ద నుండి దఖలు పొంది సర్వ సంపూర్ణ హక్కు భుక్తముతో అనుభవించుచున్న ఆస్తి అని, అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం.969/1993 దస్తావేజు పోయినదని సదరు విషయమై కొంగల మధుబాబు గారు బాపట్ల టౌన్ పోలీసు వారికి ఫిర్యాదుచేసి వారి వద్ద నుండి ది.04-01-2025న నాన్‌ట్రేసబుల్ సర్టిఫికేట్ నెం.MLD012400481647గా పొందియున్నారని తెలిపి మాక్లయింటును ఋణముకొరకు సంప్రదించి యున్నారు. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై గాని, పోయిన దస్తావేజుపై గాని ఎవరికైనా ఏవిధమైన అక్షేపణలు, కోర్టు జప్తులు, తనఖాలు ఇతర క్లయిములు వగైరాలు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 7రోజుల లోగా మాకు గాని, మా క్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారములతో తెలియజేయ గలరు. గడువులోగా ఎటువంటి క్లయిములు వగైరా రానియెడల నిష్పేచి ఆస్తిగా భావించి మా క్లయింటు సదరు అన్నలదాసు భార్గవి గారికి ఋణంమంజూరు చేసెదరని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తిని గాని, మా క్లయింటు హక్కులను గాని బైండ్‌చేయజాలవు.

షెడ్యూలు:బాపట్ల డి॥&రి.డి॥, బాపట్ల మున్సిపాలిటీ, వార్డు నెం.17, లోకాలిటీ నెం.4, అక్బర్‌పేటలోని పడమర బాపట్ల గ్రామం తాలూకు డి.నెం.649-2లో చ.గ.290.4లు స్థలమున్నూ ఇందులోని డోర్.నెం.4-8-34(ఎ), అసిస్మెంట్ నెం.1019000330రు గల ఆర్.సి.సి. డాబా ఇల్లు, స్థలమునకు హద్దులు. తూర్పు: గొట్టిముక్కల ఆనందరావుగారి ప్రహరీ గోడ హద్దు, దక్షిణం: పల్లప్రోలు నాగశిరోమణిగారి ఇల్లు, స్థలము హద్దు, పడమర: కె.కరుణాకర్‌గారి ఇల్లు, స్థలముహద్దు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డుహద్దు.

M/s. KOTAMRAJU LAW ASSOCIATES
D.No. 87-142/1, Sambasiva Nagar, Lalpuram Road, Chuttugunta, Guntur. Cell: 9490343123

దళితులు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి

- డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువది సుబ్బారావు
- డీహెచ్‌పీఎస్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నిక
- జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా దుడ్డు జోసఫ్, పులిపాటి వీరయ్య

విశాలాంధ్ర - బాపట్ల : దళితులు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలని ఎస్ డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువది సుబ్బారావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో డిహెచ్‌పిఎస్ జిల్లా సమావేశం నిర్వహించారు. సుబ్బారావు మాట్లాడుతూ దళిత అధికారులను రాష్ట్ర ప్రభుత్వం సునాయాసంగా సస్పెండ్ చేయడం వారిని మానసికంగా ఇబ్బం దులకు గురి చేయడం సర్వసాధారణ మైపోయిందన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించిన ఆలోచనలు ఆశయాలకు భిన్నంగా జరుగుచున్నాయన్నారు. 1950 సంవత్స రం నుండి అమలైన రాజ్యాంగంలోని రిజర్వేషన్లను 1970 వరకు అమలు కాలేదు ఎస్సీలలోని పేదలు 90 శాతం మంది అతి పేదలుగానే ఉన్నారన్నారు. రిజర్వేషన్లు ఎస్సీ కులాలకు 15 శాతం కేటాయిం చిన అమలులో మాత్రం 8శాతానికి మించి అమలు అవటం లేదు, స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన దళిత గిరిజనులకు న్యాయం జరగడం లేదన్నారు. ఎస్సీ సప్లైను అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 జిల్లాలలో జిల్లా కమిటీలు ఏర్పడి తగు విధంగా కార్యక్రమాలు జరుగుచున్న గతంలో ఎస్సీ సప్లైను అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ఉద్యమాలు చేసి పల్లెల్లో రోడ్లు, తాగునీరు, కమ్యూనిటీ హాల్స్ నిర్మించుకోగలిగామన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను అగ్రకులాల వారు ప్రభుత్వ పెద్దలు నీరు గారుస్తున్నారన్నారు. దళితులకు అన్యాయం జరిగితే పోలీసులు కేసులు కూడా కట్టటం లేదు, సరైన న్యాయం జరగడం లేదన్నారు. సీపీఐ జిల్లా కార్య దర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ దళితులు సంఘటితంగా లేకుండా వాళ్లలో వాళ్లు అనేక సంఘాలు పెట్టుకుని విడివిడిగా ఉంటూ ఐకమత్యం లేకుండా ఉంటున్నారన్నారు. సుప్రీంకోర్టు జడ్జిలు కూడా దళిత వర్గాలకు న్యాయం జరిగించే పరిస్థితులు లేకుండా ఉంటున్నాయన్నారు. దళితులకు ఉన్న చట్టాలను నీరుగార్చే పనిలో ఉంటున్నార న్నారు. బీజేపీ ప్రభుత్వం భారతదేశంలో అధికారం లోకి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీలుపై అనేక దాడులు జరుగుతున్నాయన్నారు. దళిత వర్గాలపై జరిగే ప్రతి దాడి పెత్తందార్లు పెట్టుబడిదారుల ఆధ్వర్యంలో జరుగుతున్నయన్నారు. ఎస్సీలకు లోన్లు ఇచ్చే పథకాలను అమలు చేయకుండా అగ్రవర్ణా కులాలకు నోటిఫికేషన్లు ఇచ్చి ఎస్సీ కులాలను దూరం చేస్తున్న ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు.

- 9 మందితో నూతన కార్యవర్గంను

ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు. అధ్యక్షులుగా దుడ్డు జోసెఫ్, ఉప అధ్యక్షులుగా మల్లెల ఏసోబు, ప్రధాన కార్యదర్శిగా పులిపాటి వీరయ్య, సహాయ కార్యదర్శిగా గుమ్మడి ప్రేమ్ కుమార్, కోశాధికారిగా కంచర్ల ఏసురత్నం, కార్యవర్గ కార్యవర్గ సభ్యులుగా పులిపాటి గౌరీ శంకర్, మిగిలిన వారిని ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల సామ్యేల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెబి శ్రీధర్, డిహెచ్‌పిఎస్ నాయకులు చిరమల ప్రకాష్‌బాబు, తేళ్ళ శ్రీనివాసరావు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

అత్యున్నత విద్యా ప్రమాణాలకు కృషి

- మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చే ందుకు తగు ప్రణాళికలు సిద్ధం చేసి వాటిని అమలుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రెవిన్యూ స్టాంపులు అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. నియోజకవర్గంలోని నగరంలో ఎస్.వి.ఆర్.ఎం కళాశాల 56వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. ఎస్.వి.ఆర్.ఎం కళాశాల ఎంతో మంది విద్యావంతులను తయారు చేసిందని, చాలా మందికి దూరంగా ఉన్న కాలంలో ఈ కాలేజీ ఆ లోటును భర్తీ చేసిందన్నారు. విద్యార్థులందరూ లక్ష్యంతో ముందుకు సాగాలి, ఇంటర్మీడియట్ సమయంలోనే స్పష్టంగా లక్ష్యాన్ని ఏర్పచుకుకోవాలని మంత్రి ఉద్బోధించారు. రాష్ట్రంలో అత్యున్నత విద్యా ప్రమా ణాలు నెలకొల్పేందుకు విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కష్టపడుతు న్నారన్నారు. రాష్ట్ర పునఃనిర్మాణం కోసం రాత్రింబవళ్లు కష్టపడుతున్న సీఎం చంద్రబాబుకు మనమంతా మద్దతుగా నిలవాలని మంత్రి అన్నారు. ఎస్.వి.ఆర్.ఎం కళాశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని మంత్రి సందర్భంగా కార్యక్రమంలో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ బుచ్చయ్య చౌదరి, ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, పాలక మండలి సభ్యులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు విద్యావేత్తలు పాల్గొన్నారు.

ఆలపాటికి అభినందనలు : ఎమ్మెల్యే వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : కృష్ణ-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అభినంద నలు తెలిపారు. బాపట్ల నియో జకవర్గం నుండి ఎన్డీఏ అభ్యర్థికి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ప్రతి ఒక్క పట్టభద్రునికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ ఘన విజయంతో ఇక ముందు జరగబోయే ఏ ఎన్నికలోనైనా కూటమి అభ్యర్థుల విజయం తథ్యం అన్నారు. రాష్ట్ర ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుని ప్రతి నియోజక వర్గానికి రాష్ట్రంలో అవసరమైన నిధులను సమకూరుస్తూ అన్ని నియోజక వర్గాలను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సాధ్యం కానిది ఏదీ లేదన్నారు. ఉమ్మడి కృష్ణ-గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలకు, మద్దతుగా నిలిచిన పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపారు.

గ్రామపంచాయతీకి ట్రాక్టర్లను వితరణ

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని ఆవులమంద గ్రామపంచాయ తీకి స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా వ్యర్థాలను ట్రాక్టర్ ద్వారా తొలగించేందుకు ట్రాక్టర్లు గ్రామ పంచాయతీకి స్థానిక ఎంపీడీవో కార్యాలయము ఆవరణలో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ లలిత సాగర్ ఎంపీడీవో సతీష్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు పిడతల నెమలియ్య మాజీ మండల అధ్యక్షులు నాగరాజు మాజీ ఎంపీపీ గడ్డం బాలయ్య మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ మొగల్ మస్తాన్వలి మాజీ డిసి చైర్మన్ పావులూరి కోటి లింగయ్య మాజీ నీటి సంఘం అధ్యక్షులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు కొలిశెట్టి కాశి విశ్వనాథరావు గొట్టిపాటి రామయ్య బస్సు నక్క కోటి వీరయ్య జనసేన నాయకులు పాల్గొన్నారు.

చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలి

- కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : పంట కాల్వలో వేసిన చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని పంచా యతీశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. పిట్లవానిపాలెం మండలం చందోలు వద్ద మేజర్ కాల్వను కలెక్టర్ మంగళ వారం ఆకస్మికంగా పరిశీలించారు. పంటకాల్వను పూడ్చేలా చెత్తను వేస్తున్నారని పంచాయతీ అధికారు లను కలెక్టర్ మందలించారు. పర్యావరణం దెబ్బ తీసేలా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. దిగువ ప్రాంతంలో పదివేల ఎకరాలకు సాగునీరు వెళ్లాల్సి ఉండగా చెత్త వేయడంతో కాల్వ పూడిపోతుందన్నారు. ప్రజలకు నష్టం వాటిల్లు తుం టే పట్టించుకోరా అంటూ నిలదీశారు. డంపింగ్ యార్డ్ కొరకు కేటాయించిన స్థలంలో చెత్త వేయని వ్వడం లేదని, కొందరు కోర్టులో కేసు వేశారని పంచాయతీ సెక్రెటరీ, ఉప తహసీల్దార్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. డంపింగ్ యార్డ్ స్థలం లేక రహదారి పక్కనే ఉన్న కాల్వలో వేయాల్సి వచ్చిందని కలెక్టర్‌కి తెలిపారు. సమీపంలోని స్మశాన స్థలం, మిగిలిన కాళీ స్థలాలపై కలెక్టర్ ఆరా తీశారు. యుద్ధ ప్రాతిపదికన చెత్త తొలగించాలని పంచా యతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తక్షణమే భూమి సర్వే చేసి 50 సెంట్లు భూమిని ఎస్‌డబ్ల్యూపిసికి కేటాయించాలన్నారు. నూతనంగా కేటాయి ంచే స్థలంలో చెత్త సంపద కేంద్ర ఏర్పాటు చేయాల న్నారు. ఇకనుంచి చెత్త బయట కనపడ రాదని హెచ్చరించారు. తక్షణమే నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్వలో చెత్త వేయరాదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు, పనుల మంజూరుపై అధికారికంగా ఉత్తర్వులు రాగానే కాల్వలో గుర్రపు డెక్క వెంటనే తొలగించాలన్నారు. ఆయన వెంట జిల్లా పంచా యతీ అధికారి ప్రభాకర్, జల వనరుల కాల్వల పర్యవేక్షణ ఈఇ మురళి కృష్ణ, ఆర్డీవో పి. గ్లోరియా, ఆర్అండ్‌బి డిఈ అరుణ కుమారి ఉన్నారు.

ఎమ్మెల్యే ఏలూరి తక్షణ స్పందనతో నిలిచిన ప్రాణం

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తక్షణ స్పందనతో ఒక నిండు ప్రాణం నిలిచినది. మండలంలోని అనంతవరం గ్రామానికి చెందిన పేద మహిళ షేక్ దిల్దార్ మొదడులో రక్తనాళాలు చిట్లి రక్తం గడ్డ కట్టటంతో, కోమాలోకి వెళ్ళింది. మెరుగైన చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చగా తక్షణం శస్త్రచికిత్స చేయవలసి వచ్చింది. ఈ చికిత్స ఆరోగ్యశ్రీలో లేకపోవడంతో స్థానిక టీడీపీ నాయకులు గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణలు విషయాన్ని వెంటనే ఎమ్మెల్యే ఏలూరికి తెలియజేశారు. తక్షణమే స్పందించిన, ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కార్యాలయానికి దరఖాస్తు చేయించి, ముఖ్యమంత్రి కార్యాలయంలోని వారితో మాట్లాడి, సత్వర చికిత్స కోసం అదే రోజు రెండున్నర లక్షల రూపాయలకు ఎల్ఓసీ అందే విధంగా కృషిచేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించడంతో కోమాలోకి వెళ్ళిన యువతికి శస్త్రచికిత్స జరిగి స్పృహలోకి రావడ ంతో రోగి బంధువులు, గ్రామస్తులు ఏలూరి సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రిలో బాధితులకు ఎల్ఓసీ పార్టీ నాయకులు గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణలు స్వయంగా అందిం చారు. ఆరోగ్యశ్రీ వర్తించని వ్యాధు లకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చేసేసాయం నిరుపేద కుటుంబాలకు వరంగా మారింద న్నారు. పార్టీ చాలా మందికి సాయం అందిస్తున్నారని, అత్యవసర పరిస్థితులలో పేదలకు వైద్యం అందించటంలో సీఎంఆర్ఎఫ్ వరంలా మారిందన్నారు. ఆపదలో ఉన్న పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. ఎమ్మెల్యే సాంబశివరావు పార్టీలు కూడా చూడకుండా దగ్గరుండి బాధితులకు సాయం అందిస్తున్నారని, ముఖ్య మంత్రి కార్యాలయం సహకారం మరువలేనిదన్నారు. ఈ 8 నెలల కాలంలోనే అనంతవరం గ్రామంలో

ముగ్గురికి 7.45 లక్షల వైద్య సాయం సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించటం జరిగిందన్నారు. గ్రామస్తులు, బంధువులు కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిమ్మల సాంబశివరావు, పోపూరి సాంబశివరావు పాల్గొన్నారు.